ఇప్పుడేమంటారు.. ప్రతిపక్షాలను నిలదీసిన జైట్లీ

న్యూఢిల్లీ: మోదీ సర్కార్ రాఫెల్ డీల్‌కు కాగ్ క్లీన్‌చిట్ ఇవ్వడంతో ప్రతిపక్షాలపై తీవ్రంగా మండిపడ్డారు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ. రాఫెల్ కుంభకోణం అంటూ దేశాన్ని తప్పుదోవ పట్టించాలని చూసిన ప్రతిపక్షాలను నిందిస్తూ వరుస ట్వీట్లు చేశారు. సత్యమేవ జయతే అని మొదలుపెట్టిన ఆయన.. తమ డీల్ యూపీయే కంటే అన్ని రకాలుగా మెరుగ్గా ఉన్నట్లు కాగ్ స్పష్టం చేసిన విషయాన్ని వెల్లడించారు. 2007లో యూపీఏ సర్కార్ డీల్‌తో పోలిస్తే తక్కువ ధర, వేగవంతమైన డెలివరీ, మెరుగైన నిర్వహణ తమ డీల్‌లో ఉన్నదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు చెప్పింది తప్పు, కాగ్ చెప్పింది తప్పు.. కేవలం ఆ వారసుడు చెప్పిందే నిజం అనడం సరికాదు అని రాహుల్ గాంధీకి కౌంటర్ వేశారు. కాగ్ నివేదికతో మహాఝూట్‌బంధన్ అబద్ధాలు మరోసారి స్పష్టమయ్యాయని ఆయన అన్నారు. ఇలాంటి అబద్ధాలతో దేశాన్ని పక్కదోవ పట్టించాలని చూసిన వారికి ప్రజాస్వామ్యం ఏ శిక్ష వేస్తుందని ప్రశ్నించారు.

పెద్దల అనుమతి లేకుండా ప్రేమ వివాహం చేసుకోము

గాంధీనగర్ : గురువారం ప్రేమికుల రోజు. ప్రేమించిన వారికి మనసులో మాట చెప్పడానికి ఉవ్విళ్లూరే వారు ఓ పక్క.. జంటగా కనిపిస్తే చాలు పెళ్లి చేస్తామని బెదిరించే గుంపులు మరోపక్క. ప్రేమికుల రోజున సర్వసాధారణంగా కనిపించే దృశ్యాలు ఇవి. కానీ వీటన్నింటికి భిన్నమైన ప్రదర్శన ఒకటి సూరత్‌లో జరగనుంది. దాదాపు 10 వేల మంది విద్యార్థుల చేత 'పెద్దలను ఎదిరించి ప్రేమ పెళ్లి చేసుకోము' అని ప్రమాణం చేయించే కార్యక్రమం ఒకటి జరగనుంది. హాస్యమేవ జయతే అనే స్వచ్ఛంద సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

సంస్థ సభ్యుడొకరు దీని గురించి మాట్లాడుతూ.. 'ప్రేమించడం, పెద్దలను ఎదిరించడం, పారిపోయి పెళ్లి చేసుకోవడం ఈ మధ్య కాలంలో బాగా పెరిగిపోయాయి. పెళ్లి చేసుకున్న వారు సంతోషంగా ఉంటే ఏ సమస్య లేదు. కానీ కొందరు పెళ్లైన ఆర్నెల్లలోపే విడాకుల తీసుకుంటున్నారు. లేదంటే ఎదిరించి చేసుకున్నందుకు పెద్దలే వారి మీద దాడి చేయడం వంటి సంఘటనలను నిత్యం చూస్తూనే ఉన్నాం. ఇలాంటి సమస్యలు తలెత్తకూడదనే ఉద్దేశంతోనే విద్యార్థుల చేత 'తల్లిదండ్రుల అనుమతి లేకుండా ప్రేమ వివాహం చేసుకోమ'ని ప్రతిజ్ఞ చేయిస్తున్నాం. 12 పాఠశాలల నుంచి దాదాపు 10 వేలకు పైగా విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరవుతారు' అని తెలిపారు.

ఆగని కల్తీరాయుళ్ల ఆగడాలు

నిజామాబాద్, ఫిబ్రవరి 13: కల్తీరాయుళ్ల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. ఉదయం నిద్రలేచిన మొదలు రాత్రి పడుకునే వరకు ప్రజల అవసరాలన్నీ కల్తీమయం అవుతున్నాయి. ప్రభుత్వాలు ఎన్నిరకాల చర్యలు తీసుకున్నా అధికారుల వైఫల్యం ప్రజలకు శాపంగా మారుతోంది. ఫలితంగా కల్తీ వస్తువులు ప్రజల ఉసురుతీస్తున్నాయి. నిత్య జీవితంలో ప్రజలకు అతిముఖ్యమైన వంట నూనెల కల్తీ అడ్డూ అదుపులేకుండా సాగుతోంది. నిజామాబాద్ వ్యాప్తంగా వంట నూనెల అమ్మకాలపై నిఘా లేకపోవడం, తనిఖీలు అసలే జరగకపోవడంతో ఏది కల్తీ, ఏది మంచి అన్నది లేకుండా ప్రతినెల కోట్లాది రూపాయల అమ్మకాలు సాగుతున్నాయి. ప్రజలను తీవ్ర అనారోగ్యానికి గురి చేసే వ్యర్థపదార్థాలు వంట గదికి చేరుతున్నాయి. ప్రతి ఇంట్లో వంటకు వినియోగించే నూనె అమ్మకాల్లో కల్తీ రాయుళ్లు తమ ప్రతాపాన్ని చూపుతున్నారు. బ్రాండెడ్ వంట నూనెల పేర్లతోను కల్తీ నూనె మార్కెట్‌లో విక్రయించబడుతున్నట్లు ఆరోపణలున్నాయి. నిజామాబాద్ నగరంతో పాటు కామారెడ్డి, పిట్లం తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కల్తీనూనెల అమ్మకాలు జరుగుతున్నట్లు విస్తృత ప్రచారం ఉంది. నిజానికి పల్లీ, పొద్దుతిరుగుడు, సోయాల నుంచి తయారైన వంట నూనెలను ప్రజలు తమ నిత్యావసరాలకు వినియోగిస్తారు. వీటి ధర ఎక్కువగానే ఉండగా బిటి పత్తి, మొక్కజొన్న చొప్ప, జొన్న, గడ్డి, ఆముదం నుంచి తీసే నూనెలు అతి తక్కువ ధరకు లభ్యమవుతుంటాయి. తక్కువ ధరకు లభించే నూనెలను పల్లీ, పొద్దుతిరుగుడు, సోయా నూనెలతో కలిపి విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వీటికి తోడు జంతు కళేబరాల నుండి తీసే నూనె సైతం పెద్ద ఎత్తున నిజామాబాద్, కామారెడ్డి, బోధన్, ఆర్మూర్ తదితర పట్టణాల్లోని ఫాస్ఫుడ్ సెంటర్‌లు, హోటళ్లకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.నిజామాబాద్ నగర శివారులోని మాలపల్లిలో అనేకసార్లు జంతు కళేబరాల నుంచి నూనె తీసే ముఠాలు పట్టుబడ్డ విషయం తెలిసిందే. అయితే పోలీసు దాడులు కల్తీ రాయుళ్లను నిలువరించకపోగా పెద్ద ఎత్తున కల్తీనూనె మార్కెట్‌లకి వస్తున్నట్లు సమాచారం. మరో పక్క వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చౌకధర నూనెలు ఆయిల్ విక్రయదారులకు చేరుతున్నట్లు సమాచారం. నిరంతరం జరుగుతున్న ఈ సరఫరా కోట్ల రూపాయల విక్రయానికి దారితీస్తుండగా వంట నూనె పూర్తిగా కల్తీమయమవుతోంది. శుభకార్యాల్లో పెద్ద ఎత్తున అవసరమయ్యే నూనెలు కొనుగోలు డబ్బాల రూపంలో జరుగుతుండగా వాటిలో ఎక్కువ శాతం కల్తీ అయిన నూనెలే ఉంటున్నాయని తెలుస్తోంది.నిరుపేద గ్రామీణులు ఖరీదైన బ్రాండెడ్ వంట నూనెలను వాడకపోగా ఎలాంటి ధృవీకరణ లేని వంట నూనెలను నేరుగా వ్యాపారుల నుంచి కొనుగోలు చేస్తారు. ఇక్కడే వారికి కావాల్సిన నూనెను కొలతల ప్రకారంగా విక్రయిస్తుండగా కల్తీనూనెలను అరికట్టలేని పరిస్థితి తలెత్తోంది. కామారెడ్డిలో ఓ వ్యాపారి కల్తీనూనెలతో కోట్లాది రూపాయలను సంపాదిస్తున్నట్లు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు సైతం అయితే పెద్ద ఎత్తున ముడుపులు అందుకుంటున్న అధికారులు అక్రమార్కునిపై చర్యలు తీసుకోలేకపోతున్నారు. సదరు వ్యాపారి పెద్ద ఎత్తున హోల్‌సెల్ అమ్మకాలను సాగిస్తూ కామారెడ్డి పరిసర ప్రాంతాల్లో సైతం కల్తీనూనెలతో ముంచెత్తుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. మరో పక్క కామారెడ్డి జిల్లా పిట్లంలో కల్తీ నూనెలకు అడ్డూ అదుపులేకుండా పోతుంది. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో చౌకగా లభించే నాణ్యతలేని వంట నూనెలు పిట్లంలో పెద్ద ఎత్తున విక్రయించబడుతోంది. మామూలు మండల కేంద్రమైన పిట్లంలో ప్రతిరోజు లక్షలాది రూపాయల వంట నూనెల అమ్మకాలు జరుగుతుండడం గమనార్హం.నిజామాబాద్ నగరంలో ఓ ప్రముఖ వ్యాపారి కల్తీవంట నూనెలతోనే కోట్లు సంపాదించినట్లు ప్రచారం ఉంది. నిజామాబాద్ గంజ్ ప్రాంతం మొదలుకొని పలుచోట్ల భారీగా కల్తీవంట నూనెలు విక్రయించబడుతున్నాయి. నూనెల తయారీ అమ్మకాలపై నిర్ధిష్ట మార్గదర్శకాలు లేకపోవడంతో వంట నూనెల విక్రయాలు ప్రజల పాలిట శాపంగా మారుతున్నాయి. వంట నూనెల దుకాణాలపై దాడులు జరిగిన దాఖలాలు లేకపోగా ప్రతి ఇంటి వంటగదిని కల్తీ పలకరిస్తోంది. ఫలితంగా ప్రజలకు గుండెపోటు, బిపి తదితర వ్యాధుల బారిన పడుతున్నారు. కల్తీనూనెల కారణంగా రక్త నాళాల్లో కొవ్వు పేరుకుపోయి చిన్నవయస్సులోనే అనేకమంది మృత్యువాత పడుతున్నారు. వైద్యులు చేస్తున్న హెచ్చరిల్లో వంట నూనెలు చేరుతుండగా కల్తీని నిరోధించలేక వంట నూనె లేకుండా వంట చేయలేక సామాన్య ప్రజలు నరకాన్ని అనుభవిస్తున్నారు.

ప్రతి రోజు 700 ఈవీఎంల తనిఖీలు

హైద్రాబాద్, ఫిబ్రవరి 13: మరోసారి ఎన్నికల నందడి నెలకొననుంది. పార్లమెంటు ఎన్నికలకు నమయం దగ్గరపడుతుండటంతో నగరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి జీహెచ్ఎంసీ కాస్త ముందుగానే ఏర్పాట్లు చేసుకుంటుంది. ఇందులో భాగంగా అత్యాధునిక ఎం 3 మోడల్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)ల చెకింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ సీలును తొలగించి ఈవీఎంలను పరీక్షించారు. నగరంలోని విక్టరీ ప్లే గ్రౌండ్స్‌లోని ఇండోర్ స్టేడియంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధుల సమక్షంలో బల్దియా అధికారులు ఈ ప్రక్రియను ప్రారంభించారు. రోజుకి కనీసం 700 ఈవీఎంలను తనిఖీ చేసేలా ప్రణాళికలను సిద్ధం చేశారు. ఈ చెకింగ్ ప్రక్రియను ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేకాధికారులను కూడా నియమించారు. పర్యవేక్షకులుగా అద్వైతకుమార్ సింగ్, సందీప్ ఝా, క్రీడల విభాగం డైరెక్టర్ శశికిరణాచారిలను నియమించినట్లు కమిషనర్ దాన కిషోర్ తెలిపారు.

చోటు మార్చినా దొరికిపోయాడు

అనిశాకు చిక్కిన సచివాలయ ఉద్యోగి

హైదరాబాద్: చేసేది అక్రమం.. అందులోనూ భయం.. అవినీతి నిరోధకశాఖ (అనిశా) అధికారులకు ఎక్కడ పట్టుబడతానోనన్న ఆందోళన మరోవైపు.. అందుకే లంచం తీసుకునేందుకు మూడు రోజుల్లో మూడు ప్రదేశాలు మార్చాడు. అయినా దొరికిపోయాడు. భర్తను పోగొట్టుకున్న బాధలో ఉండి కుటుంబ భారం మోసేందుకు కారుణ్య నియామకం కింద అటెండర్ ఉద్యోగానికి ప్రయత్నిస్తున్న బాధితురాలికి సాయం చేయకపోగా లంచం డిమాండు చేసిన సచివాలయం ఉద్యోగి ఇ.నాగరాజును అనిశా అధికారులు పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం, శ్రీరాంపురం గ్రామానికి చెందిన వి.మల్లేశ్వరరావు పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తూ అనారోగ్యంతో మరణించాడు. కారుణ్య నియామకం కింద ఆయన భార్య నాగలక్ష్మి అటెండర్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ దస్త్రానికి ఆమోదం తెలిపేందుకు సచివాలయంలోని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ కార్యాలయంలో సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న నాగరాజు రూ.60వేలు లంచం డిమాండు చేశాడు. నాగరాజు వేధింపులు ఎక్కువ కావడంతో లంచం ఇచ్చేందుకు సిద్ధపడిన బాధితురాలు అనిశాను ఆశ్రయించారు.

అనిశాకు పట్టుబడ్డ నాగరాజు

లంచం తీసుకునేందుకు రెండు సార్లు వెనకడుగు

ఈ మధ్యకాలంలో అనిశా దాడులు ఎక్కువ కావడంతో కార్యాలయంలో లంచం తీసుకునేందుకు నాగరాజు భయపడ్డాడు. కానీ లంచంపై ఆశ మాత్రం చంపుకోలేదు. బాధితురాలిని తొలుత నూర్యాపేట రావాల్సిందిగా కోరాడు. లంచం ఇచ్చేందుకు బాధితురాలు అక్కడకు వెళ్లగా అనుమానంతో డబ్బులు తీసుకునేందుకు నాగరాజు వెనకడుగు వేశాడు. మర్నాడు హైదరాబాద్ నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్‌కు రావాలన్నాడు. నాగలక్ష్మి అక్కడికి వెళ్లినా డబ్బులు తీసుకోలేదు. రెండుసార్లు చెప్పిన చోటికి బాధితురాలు రావడంతో నాగరాజుకు నమ్మకం కుదిరింది. చివరిగా మంగళవారం మహాత్మాగాంధీ ఇమ్లిబన్ బస్టాండుకు రమ్మన్నాడు. కడ్తాల్‌లో నివాసం ఉంటున్న నాగరాజు లంచం తీసుకొని అటు నుంచి అటే తన ఇంటికి వెళ్లాలని భావించాడు. ఆయన చెప్పినట్లే బస్టాండుకు వెళ్లిన నాగలక్ష్మి లంచం ఇస్తుండగా అనిశా అధికారులు నాగరాజును అదుపులోకి తీసుకున్నారు. న్యాయస్థానంలో హాజరుపరిచి అనంతరం రిమాండుకు తరలించారు.

వాలంటైన్స్ డే పురస్కరించుకొని తిను...తినిపించు

హైద్రాబాద్, ఫిబ్రవరి 13: అన్నం వరబ్రహ్మ స్వరూపమంటారు..మన ఆకలి తీర్చుకున్న తర్వాత, ఎక్కడా కూడా అన్నం వృథా కాకుండా, అది ఆకలితో అలమటించే వారికి సకాలంలో అందించేందుకు బల్దియా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. మామూలు రోజుల్లో, మహానీయుల పుట్టినరోజులు, పండుగలు వంటి ప్రత్యేక రోజుల్లో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకుండా తిను తినిపించు అన్న ఉద్దేశ్యం, గొప్ప సంకల్పంతో బల్దియా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఇప్పటికే నగరంలో ఆకలితో అలమటించే వారి కోసం ఇప్పటికే రూ.5కే భోజనాన్ని అందిస్తూ అన్నపూర్ణ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ ఇపుడు ప్రజల్లో కూడా ఒకరిపట్ల ఒకరికి ప్రేమ, అనురాగాలను పెంపొందించేందుకు 'ఫడ్ ది నీడ్' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ దాన కిషోర్ వెల్లడించారు. సాధారణంగా నగరంలోని పలు హోటళ్లు, ఫంక్షన్ హాళ్లలో ఏ కార్యం జరిగినా, ఎక్కువ మోతాదులో ఆహారం మిగిలిపోవటం, దాన్ని సరైన పద్ధతిలో భద్రపర్చుకోలేక, మరుసటి రోజున పారవేస్తుంటారు. ఈ రకంగా ఆహారం వృథా కాకుండా, అది నకాలంలో అవనరమైన వారికి అందించాలన్న గొప్ప



సంకల్పమే బల్దియా '?ఫడ్ ది నీడ్' కార్యక్రమం. ఈ నెల 14వ తేదీన ప్రేమికుల రోజును పురస్కరించుకుని నలుగురికి అన్నం పెట్టాలన్న మంచి హృదయం కల్గిన నగరవాసులను కూడా ఈ కార్యక్రమం లో భాగస్వాములను చేసేందుకు పలు స్వచ్ఛంద సంస్థల తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇందుకోసం ఉచితంగా యాప్ రూపకల్పన చేసేందుకు ఓ ఐటీ సంస్థ కూడా ముందుకొచ్చినట్లు తెలిపారు.

వరంగల్ కు శాపంగా మారిన మురికి నీరు

వరంగల్,ఫిబ్రవరి 13: మురికి నీరు వరంగల్ కు పెను నవాల్‌గా మారుతుంది. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాల్లో ఈ పరిస్థితి దారుణంగా ఉంది. ప్రధానంగా వరంగల్ అర్బన్‌తోపాటు మిగతా జిల్లాల్లో ఉన్న మున్సిపాలిటీ, నగర పంచాయతీ మండల కేంద్రాలు ఈ కోవలోకి వస్తున్నాయి. 30 వేల నుండి 50 వేల పైచిలుకు జనా భా కలిగిన పట్టణాల్లో ఈ పరిస్థితి కొట్టచ్చినట్లు కనవడుతుంది. ఒకవైపు వాహనాల ద్వారా కాలుష్యం పెరిగిపోతుండగా మరో వైపు మురికినీరు, వ్యర్థాలు, పారిశ్రామిక వాడల నుండి వస్తున్న రసాయనిక మురికి నీరు కూడా ఆందోళన కలిగిస్తుంది.పట్టణీకరణ పెరుగుతున్న వ్రన్తుత రోజుల్లో నివాన ప్రాంతాల వారికే పరిశుభ్రత పాటిస్తున్న ప్రజలు వదులుతున్న వ్యర్థాలు, మురికినీటితో కాలుష్యం కొరలు కక్కుతుంది. కాలుష్యరహితంగా ఉన్న పట్టణ, గ్రా మీణ ప్రాంతాలు నేడు దాని బారిన పడుతున్నాయి. పాలకులకు ముం దుచూపు లేకపోవడం వల్లనే పట్టణంలోని మురికి నీరు, వ్యర్థాలు, పరిశ్రమల రసాయనాలతో కూడిన నీరు కూడా ప్రధాన కాలువల్లో చేరుతుం ది.

కె & ఆర్ రైల్ ఇంజనీరింగ్ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్ 12-5-34 మరియు 35/1, విజాపేరి, సౌత్ లాలాగూడ, సికింద్రాబాద్, రంగారెడ్డి, ఆంధ్రప్రదేశ్- 500 017
టెల్ నెం. +91-040 - 27017860, ఫ్యాక్స్ నెం. 040 - 27017660 ఇమైల్ ఐడి: రెజర్ఆర్ఎఐఎల్ఇన్‌జిఐఎన్ఇఇఆర్ఐఎన్‌జ @ జి మైల్.కామ్,. సిఐన్ నెం: ఎల్ 45200ఎపి 1983పిఎల్‌సి082576,

తనిఖీ చేయబడని ఆర్థిక ఫలితాలు (స్టాండోలిన్) 31, డిసెంబర్,2018 తో ముగిసిన త్రైమాసిక సంవత్సరం

(రూపాయలు లక్షలలో)

వివరములు	ముగిసిన త్రైమాసిక చివరి అనగా 31.12.2018 ఆడిట్ కాబడని	సంవత్సరాంతపు ముగిసిప అనగా 31.12.2018 ఆడిట్ కాబడని	ముగిసిన త్రైమాసిక చివర 31.12.2017 ఆడిట్ కాబడని
మొత్తం ఆదాయం	1715.01	5235.98	485.83
నికర లాభం /(నష్టం) టాక్స్ ముందు సాధారణ యాక్టివిటీస్	23.99	100.39	4.02
నికర లాభం /(నష్టం) టాక్స్ ముందుసమయం (అసాధారణ అంశాల తరువాత)	23.99	100.39	4.02
నికర లాభం /(నష్టం) టాక్స్ తరువాత సమయం (అసాధారణ అంశాల తరువాత)	(14.61)	54.12	2.97
గత పదాబి బ్యాలెన్స్‌షీట్ లో చూపిన విధంగా రిజర్వ్ (రీ వాల్యుయేషన్లో రిజర్వ్ మినహాయించి)	(14.26)	52.66	2.97
ఈక్విటీ వాటా మూల ధనం	1577.94	1577.94	1577.94
భాగస్వామ్యం ఆదాయాలు (ఆసాదారణ అంశాలను ముందు) (రూ.10 ప్రతి) (వార్షిక కాదు)			
(ఎ) ప్రాథమిక	(14.26)	1068.77	13.23
(బి) పలుచన			
భాగస్వామ్యం ఆదాయాలు (ఆసాదారణ అంశాలను తర్వాత) (రూ.10 ప్రతి) (వార్షిక కాదు)			
(ఎ) ప్రాథమిక	(0.09)	0.33	0.02
(బి) పలుచన	(0.05)	0.18	0.02

గమనిక. పైన సెబీ (జాబితా మరియు బహిర్గత అవసరాలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క నియంత్రణ 33 క్రింద స్టాక్ ఎక్సేంజ్‌లో దాఖలు ఆర్థిక ఫలితాల వివరాణ్మతక సారం ఉంది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మట్ స్టాక్ ఎక్సేంజ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

కె & ఆర్ రైల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ కొరకు
సం/-
అమిత్ బంసాల్
సిఇఒ

స్థలం: హైదరాబాద్
తేది: 12.02.2019